క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు లబ్ధి



చెక్కును అందజేస్తున్న రాజిరెడ్డి, తదితరులు

నర్సాపూర్: సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా గురువారం రాజిరెడ్డి మాట్లాడుతూ.. వైద్యం చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సహాయం అందుతుందన్నారు. అనంతరం శివ్వంపేట మండలంలోని దొంతి గ్రామానికి చెందిన లక్ష్మికి రూ.59 వేల చెక్కు, కొల్చారం మండలం అంసాన్‌పల్లి తండాకు చెందిన సుధాకర్‌కు లక్ష రూపాయల ఎల్‌ఓసీని అందచేశారు. ఆయన వెంట డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి సన్మానం



విద్యార్థిని సన్మానిస్తున్న అశోక్‌గౌడ్

నర్సాపూర్ : నర్సాపూర్‌లోని జగన్నాథరావు కాలనీకి చెందిన ఓ విద్యార్థి ఎంబీబీఎస్‌లో కన్వీనర్ కోటాలో సీటు పొందగా మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ గురువారం సన్మానించి అభినందించారు. కాలనీకి చెందిన బేగరి బాలయ్య బేగరిదీన దంపతుల కుమారుడు సుహాస్ నిర్మల్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఈ సందర్భంగా సన్మానించి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

నారాయణఖేడ్: 30 ఏళ్లుగా కార్మికుడిగా పని చేసిన సాయిలు గురువారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి కోరారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సాయిలు పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట స్థానిక నాయకులు అశోక్, రవి, నాగన్న, కుమార్, నారాయణ, అంబయ్య ఉన్నారు.

పట్టుదలతో చదివి.. కొలువు సాధించి



డీఈఓ నుంచి ఆర్డర్ కాపీని అందుకుంటున్న ఆయిషా ఫాతిమా

టేక్మాల్(మెదక్): కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించారు టేక్మాల్‌కు చెందిన ఆయిషా ఫాతిమా జిల్లాలో ఉర్దూ మీడియంలో ఎస్ఏ బయాలజికల్ సైన్స్ ఒకే ఒక్క పోస్టు ఖాళీ ఉంది. ఆ పోస్టుకు ఎంతోమంది పోటీలో ఉన్నా ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆయిషా కైవసం చేసుకున్నారు. గురువారం మెదక్‌లో డీఈఓ రాధకిషన్ చేతుల మీదుగా బయాలజికల్ ఉపాధ్యాయురాలిగా బాధ్యత పత్రాన్ని స్వీకరించారు.

పీర్లతండాలో పూజలు



పూజల్లో పాల్గొన్న తండావాసులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని పీర్లతండాలో జగదాంబదేవి, సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం తృతీయ వార్షికోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు లక్ష్మన్‌నాయక్ ఆధ్వర్యంలో దేవతామూర్తులకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హోమం, బోగ్‌బండార్ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజునాయక్, నాయకులు, సేవాలాల్ భక్తులు పాల్గొన్నారు.

జాయినింగ్ రిపోర్టులు సమర్పించాలి

సంగారెడ్డి ఎడ్యుకేషన్: డీఎస్సీ నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు శుక్రవారం సా.5 గంటల లోపు సంగారెడ్డిలోని విద్యాధికారి కార్యాలయంలో జాయినింగ్ రిపోర్టులు సమర్పించాలని డీఈఓ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.



నర్సాపూర్ రూరల్: తుజల్‌పూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నర్సాపూర్: శివాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చిలప్‌చెడ్: అంతారంలో...

బంగారు బతుకమ్మ ఉయ్యాలో..

జిల్లావ్యాప్తంగా గురువారం బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. మహిళలు, యువతులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేసి మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.



చిన్నశంకరంపేట: శేరిపల్లిలో బతుకమ్మ సంబరాలు



పెద్దశంకరంపేట(మెదక్): బతుకమ్మతో చిన్నారి



అల్లాదుర్గం: గడిపెద్దాపూర్‌లో..



మనోహరాబాద్: ఆకట్టుకున్న భారీ బతుకమ్మ



కమలాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వెల్దుర్తిలో ..



కొల్చారం: పైతరలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



పాపన్నపేటలో..



మెదక్ మున్సిపాలిటీ: బతుకమ్మతో దంపతులు



తూప్రాన్ చెరువు కట్టపై బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మెదక్‌జోన్: బతుకమ్మలు నిమజ్జనం చేసేందుకు వెళ్తున్న ఖాజీపల్లి గ్రామస్తులు



శివ్వంపేట: చండిలో బతుకమ్మ సంబరాలు



చేగుంట: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



పెద్దశంకరంపేట(మెదక్): ఆర్యవైశ్యసంఘం వద్ద భక్తుల పూజలు

భవానీ మాతగా దర్శనం

దేవీ శరన్నవరాత్రోత్సవాలు జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో వైభవంగా జరుపుతున్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా గురువారం వివిధ ఆలయాలు, మండపాల వద్ద దుర్గా మాతను ప్రత్యేకంగా అలంకరించారు. నర్సాపూర్ శివాలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారు దుర్గా భవానీగా దర్శనం ఇచ్చారు. కాళ్లకల్ బంగారమ్మ దేవాలయం, మనోహరాబాద్‌లో నెలకొల్పిన మండపాలలో చండీహోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు సామూహిక కుంకుమార్చనల్లో పాల్గొన్నారు.



నర్సాపూర్ : దుర్గాభవానీ మాతగా అమ్మవారు



మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్ బంగారమ్మ దేవాలయంలో చండీ హోమం చేస్తున్న మాలధారులు

విజేత జట్టుకు కప్ అందజేత



విజేత జట్టుకు చెక్కు, కప్‌ను అందజేస్తున్న చంద్రశేఖర్

జహీరాబాద్: మండలంలోని రంజోల్ గ్రామంలో ఐదు రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో కార్పెల్ ఆర్కిటెక్చర్ జట్టు టైటిల్‌ను దక్కించుకుంది. గురువారం మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్ విజేత జట్టుకు రూ.50వేలు, కప్, రన్నర్‌గా నిలిచిన దత్తు సీసీ జట్టుకు రూ.30వేల నగదును అందజేశారు. టోర్నమెంట్‌లో 14 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. క్రీడలను ప్రోత్సహించేందుకు తన వంతు పాటుపడతానన్నారు. కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు ఎండీ. జబీర్, సయ్యద్ సక్లెన్, కాంగ్రెస్ నాయకులు ఎండీ.ఖాజామియా, నరేష్‌గౌడ్, కండెం నర్సింహులు, ఎం.జి.రాములు, ఖలీల్, అర్షద్, అక్బర్, ఇనాయత్, ఖదీర్, ఆయూబ్, మన్సూర్ పాల్గొన్నారు.

సబ్‌స్టేషనల్‌లో ఆయుధ పూజ



పూజలు చేస్తున్న ఏఈ ప్రశాంత్ తదితరులు

మునిపల్లి(అందోల్): మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ ప్రశాంత్ ఆధ్వర్యంలో గురువారం ఆయుధ పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పటాన్ చెరు: చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బీడీఎల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి మండలం షేర్‌గూడెంకు చెందిన శంకర్(38) పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామిక వాడలోని సింథోకెం ల్యాబ్స్‌లో బాయిలర్ వద్ద ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో అక్టోబర్ 1న అర్ధరాత్రి విధులు నిర్వహిస్తున్న సమయంలో బాయిలర్ గేట్‌వాల్ నుంచి వేడి నీరు శంకర్‌పై పడి తీవ్రంగా గాయపడ్డ విషయం తెలిసిందే. గురువారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శంకర్ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

జహీరాబాద్ టౌన్: పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసినట్లు టౌన్ ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు. వివరాల ప్రకారం.. పట్టణంలోని అల్లీపూర్ సుజుకి షోరూం వెనుక బుధవారం రాత్రి పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చిందన్నారు. ఈ మేరకు దాడి చేసి అరెస్టు చేశామన్నారు. వారి నుంచి పేకాట ముక్కలు, రూ.56,900 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దీక్షాధారుల భోగ్ బండార్

నారాయణఖేడ్: మండలంలోని చల్లగిద్ద తండాలో భవాని దీక్షాధారులు గురువారం భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి గిరిజనుల మహరాజ్ విశ్వనాథ్ రామ్ దేవ్, చోటీ రామ్‌గోపాల్‌నాయక్, మోహన్, విఠల్‌నాయక్‌లు పాల్గొన్నారు. దీక్షాధారులు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. భోగ్ బండార్‌కు గిరిజనులు భారీగా తరలివచ్చారు.

టోర్నమెంట్ విజేతగా కామారంతండా

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట మండలం కామారంలో నిర్వహిస్తున్న మాజీ పీఏసీఎస్ చెర్మన్ పాపయ్యగారి సంగారెడ్డి స్మారక క్రికెట్ పోటీలలో కామారంతండా జట్టు విజేతగా నిలిచింది. పోటీలలో మొత్తం 24జట్లు పాల్గొనగా మిర్జాపల్లి తండా, కామారంతండా జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. గురువారం ఫైనల్ పోటీలు నిర్వహించగా కామారంతండా జట్టు విజేతగా నిలిచింది. దీంతో నిర్వాహకులు ఆ జట్టుకు రూ.10వేలు ప్రైజ్ మనీ తోపాటు విన్నర్ ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో రామాయంపేట మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పాపయ్య గారి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, నాయకులు రమేష్‌గౌడ్, జీవన్, స్వామి పాల్గొన్నారు.



ట్రోఫీ అందజేస్తున్న నాయకులు

పంట పొలాలకు దారి చూపండి

- తహసీల్దార్‌తో మొరపెట్టుకున్న జీడిపల్లి రైతులు

మనోహరాబాద్(తూప్రాన్): తమ పొలాలకు వెళ్లేందుకు దారి లేకుండా పోతుందని గురువారం మండలంలోని జీడిపల్లి రైతులు తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డితో మొర పెట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గ్రామంలో కాల్వ వెనుకాల భూములను రైతులు సాగు చేసుకుంటున్నారు. రైతులు పొలాలకు వెళ్లేందుకు ఉన్న దారి రేడియంట్ కేబుల్ పరిశ్రమకు చెందిన పట్టా భూమి కావడంతో పరిశ్రమ యాజమాన్యం గేట్ పెట్టి కాంపౌండ్ నిర్మాణం చేపట్టింది. గ్రామ రైతులు ఆ పనులను అడ్డుకొని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే తహసీల్దార్ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. రైతులు, పరిశ్రమ ప్రతినిధులతో మాట్లాడి దారి కోసం చర్చించారు. ఈ విషయాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఇరువర్గాలకు తెలిపారు. వీరి వెంట ఆర్ఐ దీక్షిత్, మాజీ సర్పంచ్ నగేశ్, నాయకులు రాగం శ్రీనివాస్, శ్రీశైలం, రైతులు, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.



రైతులు, పరిశ్రమ సిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి

తుల్జాభవాని ఆలయానికి పాదయాత్ర



తుల్జభవాని ఆలయానికి చేరుకున్న భక్తులు

జహీరాబాద్ టౌన్: దేవీ శరన్న నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవానిమాత ఆలయాన్ని సందర్శిస్తుంటారు. అలాగే, నియోజకవర్గంలోని భవానమ్మపల్లిలో గల తుల్జభవాని మాతను కూడా సందర్శించి, పూజలు నిర్వహిస్తుంటారు. తుల్జాభవాని మాత మందిరాన్ని ఛత్రపతి శివాజీ మహరాజ్ నిర్మించారని చరిత్ర చెబుతుంది. దసరా పండగ పురస్కరించుకుని ఛత్రపతి శివాజీ మహారాజ్ పాదయాత్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం భక్తులు జహీరాబాద్ నుంచి భవానమ్మపల్లి వరకు పాదయాత్ర చేపడుతున్నారు. ఈ మేరకు గురువారం భవాని భక్తులు మహా పాదయాత్ర ప్రారంభించి, కాలినడకన భవానమ్మపల్లికి చేరుకున్నారు. ఉదయం ప్రారంభమైన పాదయాత్ర సాయంత్రం భవానమ్మపల్లికి చేరుకుంది. తుల్జభవాని మాతను దర్శించుకుని భక్తులు అనంతరం పట్టణానికి తిరుగు ప్రయాణమయ్యారు. పాదయాత్రలో కమిటీ సభ్యులు నర్సింలు, నారాయణ, విశ్వనాథ్‌యాదవ్, నరేష్‌పాటిల్, వైద్యనాథ్, అంజి, గోపాల్, శంకర్ సాగర్, సిద్దు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.